టెక్టార్ : మా మస్సీ 535 HP పిల్ల ట్రాక్టర్లు తక్కువండి.
ట్రాక్టర్ల రుణాలు పుతుమ్మ పథకం క్రింద ఇచ్చుటకు అమ్మబడును.
ధర రు. 12,400/- (మ్యులు, రెతిపరి ఫార్జీలు అదనం)
"టెక్టార్" హిందూస్థాన్ 50. HP డీజిల్ ట్రాక్టర్లు ఇతర
బడ్జెటు రాయితీలో (ప్రసిద్ధి చెందినవి. ధర రు. 17,650
(మ్యులు, రెతిపరి ఫార్జీలు అదనం) రెడీస్టాకునుండి దొరుకును.
స్పేరు పార్టులు మా వద్ద దొరుకును. సర్వీసు మా ప్రత్యేకత.
డిస్ట్రిబ్యూటర్లు : పోస్ట్ : 498
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
H. O. రాజోపాధ్యాయ వీధి, విజయవాడ - 2
బ్రాంచీలు : హైదరాబాదు, కాకినాడ, మరియు గుంటూరు.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No. H: 30[illegible] FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 68. సంచిక 60

కలకత్తా మెడికల్ ఎస్.యస్.సేన & కంపెనీ
కలకత్తా మెడికల్ కాలేజీ యందు చదువుచున్న విద్యార్థులు
కస్తూరి కల్పరసాయన
నత్రోజను, జీవశ్శక్తిని కలిగించునది
కలకత్తా మెడికల్ ఎస్.యస్.సేన & కంపెనీ కలకత్తా-1
ఆంధ్ర ప్రదేశ్ ఏజన్సీస్ పి. బి. నెం. 116, విజయవాడ-1

విజయవాడ, సోమవారం 30-5-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

"పేదవర్గాల పరిస్థితిని మెరుగుపర్చనిదే స్వాతంత్ర్యం వ్యర్థం"

జాతీయసంపద సక్రమంగా పంపిణీ చేయడానికి కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని కామరాజ్ ఉద్బోధ

సామ్యవాద లక్ష్యంపట్ల విశ్వాసంలేని వారినిచూసి భయపడరాదని చీరాల సభలో విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి) చీరాల మే 29:

జాతీయ సంపదను, ఉత్పత్తిని అధికంచేసి బీదలకు సక్రమంగా సరఫరా చేయడానికి కృషి జరుగుతోందని, ఈ సరఫరా సక్రమంగా జరుగుతున్నదో లేదో ప్రతి కాంగ్రెసు కార్యకర్త కావలా కాస్తూవుండాలని, అలా కాని పక్షంలో మన స్వాతంత్ర్యం నిరుపయోగం కాగలదని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడిక్కడ పేర్కొన్నారు.

ఇక్కడ ప్రసాద్ థియేటర్ ప్యాలెస్‌లో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సభలో శ్రీ కామరాజ్ ప్రసంగిస్తూ, ఇలా అన్నారు :

"అనేక త్యాగాలుచేసి స్వాతంత్ర్యాన్ని సాధించుకొన్నాము. ఈ స్వాతంత్ర్యం బీదల పరిస్థితిని బాగుచేయడానికి ఉపయోగపడాలి. అందుకే సామ్యవాద లక్ష్యంతో అనేకవైప పథకాలను తదూరు చేసుకొంటున్నాము. జాతీయ సంపదను, ఉత్పత్తిని అధికంచేసి బీదలకు సక్రమంగా సరఫరా చేయడానికి కృషిచేస్తున్నాము. ఆ సరఫరా సక్రమంగా జరుగుతున్నదో లేదో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కావలా కాస్తూ వుండాలి. లక్ష్యంటికాని మన లక్ష్యం సిద్ధించదు. లేకపోతే మన స్వాతంత్ర్యం నిరుపయోగమవుతుంది.

ప్రజాస్వామ్యం పద్ధతులలో పార్లమెంటరీ పాలనను లక్ష్యంగా పెట్టుకొన్నాం. ఈ లక్ష్యంలో విశ్వాసం లేనివారు కాంగ్రెస్‌లో చేరుతుండటం ప్రమాదం. పాపలా పెడితే కాంగ్రెస్ సభ్యత్వం వస్తుంది. అదివరలో కాంగ్రెస్‌లో చేరితే ఏదో ఒక త్యాగం చేయవలసి వుండేది. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరినవారంతా ఏ పంచాయితీసమితి అధ్యక్షుడో అవనో, జిల్లా పరిషత్ అధ్యక్షులవనో, శాసనసభ్యులవనో కోరుతున్నారు. అది నెరవేరకపోతే కాంగ్రెస్‌ను ఎదిరించి పోటీచేయడానికి కృషి చేస్తున్నారు.

"అందువల్ల కార్యకర్తలు వీరినందరినీ చూసి భయపడనక్కర్లేదు. కార్యదీక్షతో కృషిచేస్తే లక్ష్యాన్ని సాధించుకోగలం."

శ్రీ ప్రకాశం కోటయ్య స్మారకం పరిశీలకులు, శ్రీ మంతెన వెంకటరాజు అధ్యక్షత వహించారు.

కాంగ్రెసువాదుల వైఖరి: మంతెన విమర్శ

కాంగ్రెసు లక్ష్యాలలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికే నమ్మకం లేదనీ, ఉపన్యాసాలుచెప్పి ప్రజలను నమ్మించే వీలులేదనీ, పి. సి. సి. మాజీ కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు నేడు ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశానికి అధ్యక్షతవహిస్తూ విమర్శించారు.

శ్రీ మంతెన తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు : కాంగ్రెసు లక్ష్యాలలో నమ్మకం ఉన్నవారు కాంగ్రెసులో ఎంతమంది ఉన్నారు? ఉన్నవారవుతే లక్ష్యసాధనకు ఏమి చేస్తున్నారు? ఉపన్యాసాలుచెప్పి ప్రజలను నమ్మించే వీలులేదు. కాంగ్రెసు ఏమి చేసిందీ తెల్పితే ఒక్క వోటు కూడా రాదు. కాంగ్రెసు ప్రభుత్వ పరిపాలనలోనూ, సంస్థానిర్వహణలోనూ అనేక లోపాలు ఉన్నాయి. బ్లాకుల విభజన తాను మారు చెయ్యడాన్ని కాదుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. ఎవరిపర్యంవారు అని ప్రశ్నించి ప్రత్యర్థిపర్యం అవుతే రద్దుచేయటం జరుగుతోంది."

శ్రీ వన్నవనేని వెంకట్రావు వందన మర్పణం చేశారు.



ఇది రోజా పాసుంత్రం 5—45 కు విజయవాడనుండి బందరు పోయే రైలుబండి. ప్రజలకే మొప్పం రావచ్చు భయం లేకుండా రైలు పెట్టెల టాపులమీద ఇంతమందీ ఎలా ప్రయాణం చేస్తున్నారో, రైల్వే అధికారులు ఏ విధంగా అనుమతిస్తున్నారో తెలియదు. ఉపయం పాల బండిలో విజయవాడ వచ్చి పాలు అమ్ముకొని తిరిగి వెళ్లడానికి: ఇదివరకిటి మామిడి తుంగల్ రైలుబళ్లు, లేదనీ, ఈ ఒక్క బండి తప్పితే రాత్రికి విజయవాడలో కాలక్షేపం చేసి, మరునాటి పాలకేరం పోగొట్టుకోవాలి మన్నుంది గాబట్టి ఎంత లద్దీ అయినా ప్రయాణం చేయక తప్పదని ప్రయాణికులు విచారించగా తెలిసింది.

గోదావరి డెల్టాలో రెండవ పంటకు పోచంపాడు నీరు

కేంద్రం అధిక ధనాన్ని కేటాయిస్తే ప్రాజెక్టు పూర్తికావడానికి సరఫరాకు అవకాశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మే 29:

పోచంపాడు ప్రాజెక్టు త్వరలో పూర్తికావడానికి కేంద్రం అధిక ద్రవ్యాన్ని కేటాయిస్తే, ఈ ప్రాజెక్టు పూర్తి కాకుండానే, ఫలితాలు అందగలవనీ, గోదావరి డెల్టా రెండవ పంటకు నీటిని అందించగలమని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెలియజేశారు.

ఆ ప్రతినిధి ఇంకా ఇలా చెప్పారు. "పోచంపాడు దగ్గర గోదావరి కుడి పాయలో ఒక అరమైలు పొడవు గట్టి కట్ట నిర్మాణమైనది. ఇక్కడ నదీ గర్భం, సముద్ర మట్టానికి 980 అడుగుల ఎత్తువస్తుంది. వేయి అడుగులదాకా కొన్ని చోట్ల (అనగా 20 అడుగులు) 985 అడుగులవరకూ కొన్ని చోట్ల (15అడుగులు,) రాతికట్ట నిర్మాణం జరిగివుంది.

ఎడమ పాయలో మైళ్ళవరకు కట్ట నిర్మాణమై అవుతుంది. కుడిపైపు కూడా వాలుగు మైళ్ళ మట్ట కట్ట వేయవలసి వుంది. అందులో రెండు మైళ్లు పూర్తి అయింది. కాల్వలలో కుడి కాల్వ 12మైళ్ల వరకూ త్రవ్వకంలో వుంది. 100 అడుగుల ఎత్తువరకూ అనకట్టను ఇంకా కట్టవలసి వుంది. ఈ అనకట్టను అడుగున 93 అడుగులెడల్పు, పైకి వచ్చేసరికి 20 అడుగుల వరకు ఉంటుంది. ఈ ఏడాది ప్రాజెక్టులకు 120 లక్షల రూపాయలను కేటాయించారు. ఈ ఏడాది కి మరో కోటిరూపాయిలైనా అవసరం. ఇంకో కోటి రూపాయిలను కేటాయిస్తే, ఆనకట్ట కొంత త్వరగా తేస్తే, గోదావరి డెల్టాలో రెండవ పంటకు నీటిని అందింపజేయవచ్చు. కేంద్ర ప్రభుత్వం ఇందుకు తగిన సహాయంచేస్తుందని ఆశిస్తున్నాము. ఈ ప్రాజెక్టుకు తగిన నిధులు కేటాయించడంవల్ల రెండుదీనిజన్న లోనికొస్తుంది ఎత్తివేయవలసివచ్చింది. అందుచేత దీనికి తగినంత ద్రవ్యం కేటాయించాలి"

విజయవాడ అజిత్‌నగర్‌లో 300 ఇళ్లు దగ్ధం

ఐదు బ్లాకులు పూర్తిగా తుడిచిపేత: 2000 మంది పేదలకు నిరాశ్రయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, మే 29:

నేటి తెల్లవారుజామున మూడు గంటల సమయంలో ఇక్కడి అజిత్‌నగర్ కాలనీలో ఘోర అగ్నిప్రమాదం సంభవించి, పేదల పూరిపాటలు ముప్పయిమందికి పైగా అగ్నికి ఆహుతి అయినవి.

పెదవోగిరాలలో 200 ఇళ్లు దగ్ధం

పెదవోగిరాలలో నేటిమధ్యాహ్నం ఒంటి గంటకు అగ్నిప్రమాదం సంభవించి 200 ఇళ్ళుపూర్తిగా లేపాతి అయినట్లు తెలుస్తోంది. ఇంకా వివరాలు అందలేదు.

రైలుకట్ట అవతల పేదల కోసం సుమారు [illegible] ప్రజల నిర్మించిన ఈ కాలనీ నేడు అగ్నిదేవుని ప్రచండ ప్రతాపానికి గురి అయి అయిదు బ్లాకులదాకా పూర్తిగా దగ్ధమయినవి. మంటల నార్పడానికి నీటి సౌకర్యాలు సరిగా లేక అగ్నిమాపక దళాలవారు కొంత ఇబ్బందిని ఎదుర్కోవలసి వచ్చింది. మున్సిపల్ వ్యాన్‌లు తీసుకువచ్చిన నీరు, కాలనీలోని బావులు, బోరింగ్ పంపులనుంచి పీగు తోడి మంటలను ఆదుపులోకి తెచ్చారు.

అజిత్‌నగర్‌లో అన్ని చిన్న చిన్న తాటాకు పాకలే. అయినందున నిప్పు అంటుకొన్న కొద్ది నిముషాలలోనే మంటలు విస్తృతమైనవి. దీనికి తోడు పెదమరగాలి తీవ్రంగా వీస్తున్నందున మంటలు మరింత విజృంభించి, గంటలు గడవకుండానే తరిగి అరగంటలో సుమారు అయిదు బ్లాకులలో పాకలన్నీ పూర్తిగా దగ్ధం చేసినవి. మరి అయిదు బ్లాకులలో గుండ్లు కూడా చాలవరకు పరశురామప్రీతి అయినవి. ఒక కర్రెల అడితీకూడా మంటలకు ఆహుతి అయింది.

ఇది ప్రమాదవశాత్తు జరిగినదేనని పోలీసు అధికారులు చెబుతున్నారు. గత 15 రోజులుగా రాత్రింబగళ్లు కాలనీలో పోలీసులు కాపలా కాస్తున్నారని, విద్రోహచర్యకు ఎట్టి ఆస్కారం లేదని పోలీసు అధికారి అన్నారు.

కాని స్థానిక ప్రజలను విచారించగా, "ఎవడో నిప్పంటించే వుంటాడు. లేకపోతే 3 గంటలసమయంలో ప్రమాదం జరగడమేమిటి" అని అంటున్నారు.

కొంపాగోడూ పోయి సర్వనాశనం కాగా ఆబాలగోపాలం భోరున విలపిస్తున్న ఆర్తధ్వనులు హృదయవిదారకంగా వుంది. 'అయ్యా మా ప్రాణాలు అరచేత పెట్టుకొని వున్నాం. అగ్నిప్రమాదాలు మొదలుపెటినదగ్గరనుంచి మాకు భయంగానే వుంది. చివరకు మా భయమే నిజమైంది. సర్వనాశనం అయిపోయాందాబూ, మాగోడు ఎవరికి పడుతుంది' అని ఒక మునలివ్యక్తి విలపించాడు.

బిన్నట్లు, అమ్ముకొనే మరోవ్యక్తి 'అయ్యా నా కష్టార్జితం అంతా బూడిదపాలై పోయింది. ఏమీ మిగలలేదు. ఇక నా కేటి దిక్కుబాబూ అని వాపోయాడు. సర్వస్వం కోల్పోయినందువల్ల ఆవేదనను పట్టలేక, తమ దుస్థితి తలచుకొనివాపోయే స్త్రీల దుఃఖానికి అంతులేకుండా వుంది.

సుమారు నాలుగువందల గంటలసమయానికి కూడా ఇంకా మంటలు చల్లారలేదు. నిట్టూర్పు వాసాలు ఇంకా కాలుతూనే వున్నవి. అగ్నిమాపకదళంవారు మంటలను అర్పుతున్నారు. ఈ ప్రమాదంలో జననష్టం ఏమీ సంభవించలేదని తెలుస్తోంది. సుమారు రెండువేలమంది పేదలు నిరాశ్రయులైనారు.

మానవుల లోపాలవల్ల 1085 రైలుప్రమాదాలు

1964-65 సంవత్సరపు వివరాలు

న్యూఢిల్లీ, మే 29 : 1964—65 సంవత్సరంలో జరిగిన రైలుప్రమాదాలలో కనీసం 1085 ప్రమాదాలు మానవుల లోపంవలన కలగినవేనని ఒక పరిశోధనలో తేలింది.

1964—65లో జరిగిన 2906 రైలు ప్రమాదాలలో 1930 ప్రమాద కారణాలను పరిశీలించగా ఈ విషయం తేలింది. 601 ప్రమాదాలు సాంకేతిక లోపాలవలనూ, 245 తదితర కారణాలవలనూ జరిగినవని తెలుస్తున్నది.

1963—64లో 6450 చిన్నతరహా ప్రమాదాలు జరుగగా 1964—65లో 5506 ప్రమాదాలు జరిగాయి.

పరిశ్రమల్లో పరిశోధన వ్యయం

పన్ను మినహాయించేటందుకు ప్రభుత్వం సిద్ధం

న్యూఢిల్లీ, మే 29—పరిశ్రమలలో పరిశోధనకు ప్రాధాన్యత యిచ్చే పథకాలు చేపట్టి వట్లయితే ఆ ఖర్చుపై పన్ను సౌకర్యం కలుగజేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మహాభాయ్ షా అన్నారు.

"నాల్గవ ప్రణాళికలో నిర్వహణ" అన్న అంశంపై జరిగిన సమావేశంలో శ్రీ షా ప్రసంగిస్తూ సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధికి ప్రాధాన్యత యిచ్చే ఏ పరిశ్రమ కయినా ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

కొత్త పద్ధతులను తెలుసుకొని కూడా వాటిని వినియోగించుకోనే స్థోమతులేని ఏ పరిశ్రమకైనా ఆర్థిక సహాయం చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని కేంద్ర మంత్రి తెలియజేశారు.

కార్మికుల విద్యను గురించిన పథకాన్ని పటిష్టం చేయటానికి ప్రభుత్వం యోచిస్తున్నదని ఈ సమావేశంలో ప్రసంగిస్తూ కేంద్ర కార్మిక మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్ అన్నారు.

—:o:—

1960-1961 లో ఆర్. టి. సి. లో అవకతవకలు

దర్యాప్తుకై గవర్నర్ ఆదేశం

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, మే 29—1960—61 సంవత్సరాలలో రోడ్డు రవాణా సంస్థకు సంబంధించిన కొన్ని అవకతవకలు దర్యాప్తు చేసేటందుకుగాను ప్రభుత్వం వాగార్ వసాగర్ ప్రాజెక్టుకు అర్థికి సంపాదకులు అయిన శ్రీ పి. వి. రమణరావును నియమించింది. నియమించిన దర్యాప్తు [illegible] 3 మాసాలలో శ్రీ పి. వి. రమణరావు ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించగలరు. 1964—65 సంవత్సరానికి సంబంధించిన వార్షిక లెక్కలన్నీ [illegible] ఈ దర్యాప్తు అధికారి పరిశీలిస్తారు

"ఆంధ్రరత్న ఆశయాల సాధనకు దీక్షతో కృషి"

చీరాలలో స్థానిక కుటీరానికి శంకుస్థాపన చేస్తూ శ్రీ కామరాజ్ విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి") చీరాల, మే 29:

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడ "ఆంధ్రరత్న స్థానిక కుటీరానికి" శంకుస్థాపన చేసి, ఆంధ్రరత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆశయాల సాధనకు మనం అంతా కృషి చేయాలని ఉద్బోధించారు

శ్రీ కామరాజ్ తన ప్రసంగంలో యిలా అన్నారు : "గోపాలకృష్ణ ఆంధ్రరత్నకంటే, ధారతరత్న. ఆయనపేరు ఎప్పటికీ బ్రిటిష్‌వారికి పాడలుగా వుండేది. ఆయన స్వాతంత్ర్య సాధనకోసం చాలసంవత్సరాలు జైలుకుపోయారు. తరతరాలకు జైలులో వున్నారు. ఆంధ్రరత్న ఒకటి. ఆయనను అందరితోపాటుగా జైలులో వుంచేవారుకాదు. వేరే ప్రత్యేకంగా వుంచేవారు. 45 సంవత్సరాల భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో చీరాల పేరూ పేరు ఎంతో గొప్పగా వినపడేది. దానికంటకూ గోపాలకృష్ణయే కారకుడు. ఇంగ్లండులో ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నతపదవినిగాని, ఉన్నత జీతాన్ని ఆశించక ఆయన గాంధీగారి ఉద్యమంలో చేరారు. పన్నుల నిరాకరణ, అస్పృశ్యతా నివారణ కార్యక్రమం. దానికి ఎంతో త్యాగం అవసరం. అప్పటికీ కూడా అది సాధ్యం కాదు. గోపాలకృష్ణ అందరికంటే ముందు వుండి ఆ కార్యక్రమాన్ని జయప్రదంగా జరిపారు. గోపాలకృష్ణ అంటే ప్రజలకు అంత ఉండడానికి కారణం, ఆయన [illegible] ఒకరికి ఒకరే వారి [illegible] సంపుకొంటూ [illegible] చేయడానికి. [illegible] చిన్నతనంలోనే [illegible] దురదృష్టం. ఆయన ఆశయాల సాధనకు మనం అంతా కృషిచేయాలి."

తర్వాత శ్రీ దామోదరం సంజీవయ్య ప్రసంగిస్తూ యిలా అన్నారు:

"చీరాల పంతంవారు అదృష్టవంతులు. ఈ పంతానికి ఆంధ్రరత్న కీర్తి ప్రతిష్ఠలు తెచ్చాడు. అందువల్ల ఈ పంతంలో నివసించేవారు ఆంధ్రరత్న ఆశయాలు నిర్వర్తించడానికి కంకణం ధరించి కృషిచేయాలి. అనేక స్మారకాలను మనం చూస్తున్నాము. ఆ స్మారకాలు కాలగర్భంలో అ ఆశయాలకు వ్యతిరేకంగా కృషిజరగడం కూడా చూస్తూనేవున్నాం.

"అయితే ఈ స్మారకకుటీరానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ పవిత్రహస్తాలతో శంకుస్థాపన జరిగిందికాబట్టి, అది నిర్వివాదం కాగలదని ఆశిస్తున్నాము."

శ్రీ ఎస్. వి. శేషయ్య వందనాన్ని అర్పించారు.

"శ్రీ కామరాజ్ విజయవాడలో ప్రవేశించినంగారి విగ్రహాన్ని చూసినప్పుడే శ్రీ దామోదరం సంజీవయ్యతోను, శ్రీ మల్లాదిరెడ్డితోను అన్నాను, ఈ విగ్రహం ఇక్కడ వుండ కూడదని. అది అని. ముద్రాసులో హైకోర్టుకు ఎదురుగుండా స్థానిక కమిషనర్ వచ్చినప్పుడు వెళ్ళండి, వెళ్ళండి అంటూ కేకలువేస్తూ, [illegible]

(మిగతా 5 వ పేజీలో)

గుడివాడలో 300 ఇళ్లు పరశురామప్రీతి: ఒక స్త్రీ మృతి

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, మే 29 : గుడివాడకు చెందిన మండపాడు గ్రామంలో నేటి మధ్యాహ్నం 12 గంటలకు సంభవించిన ఘోర అగ్నిప్రమాదములో 300 ఇళ్లు—కొన్నిసెంకుటిళ్లులోనూ దగ్ధమైనవి.

ఈ ప్రమాదంలో ఒక 20 సం.ల స్త్రీ తమ దాసుకువు నాలుగేళ్ళు తెచ్చుకుందామని మంటల్లోకిపోయి తిరిగి రాలేక ప్రాణాలు కోల్పోయింది. ఇంకా ఒకరిద్దరు మరణించి ఉంటారని అంటున్నారు. ఇరువురు పసిపిల్లలు జాడ తెలియటంలేదు.

ఒక పెద్ద గడ్డివాము అంటుకుని, తీవ్రమైన గాలిమూలంగా గ్రామమంతా మంటలు అల్లుకు పోయాయి. ఇళ్ళల్లోని సామానులు వస్త్రములు ఎవరూ తెచ్చుకోవడానికి వీలు లేనంగా లగ్గిజ్వాలలు విజృంభించాలు.

గుడివాడలోని అగ్నిమాపకదళానికి సమాచారం పంపగా, ఫిరుమిరాలమంచికూడా అగ్నిమాపకదళాలు వచ్చి మంటల నదుపు చేసే యత్నంచేశాయి.

ఈ ప్రాంతమంతా నిరాశ్రయుల ఆర్తనాదాలతో హృదయవిదారకతో మొండిగోడలతోను మిగిలిపోయింది. స్థానిక అధికారులు పోలీసు అధికారులు అక్కడకు వెంటనే వచ్చారు.

సెమ్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ టి.సి. పాండురంగం, సబ్‌డివిజనల్ స్టేషన్ ఆఫీసర్ శ్రీ ఎస్.ఆర్. రంగారావు మరికొందరు అధికారులు అక్కడకు హుటాహుటి [illegible] ఎదిగిన సమాచారం [illegible] కాని [illegible]

కారు ప్రమాదంలో ప్రధాన మంత్రి వైదుగాని మృతి

అంబాలా, మే 29 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రత్యేక వైద్యుడైన డా.వి.ఎన్. బేడీ నేటి ఉదయం కారు ప్రమాదంలో ఇక్కడికి 15 మైళ్ల దూరంలో ఉన్న రాజపూర్‌లో మరణించారు.

కారులో ప్రయాణంచేస్తున్న ఆయన తల్లి, భార్య, ముగ్గురు కూతుళ్ళు, కారు డ్రైవరు గాయపడ్డారు. వారిని అస్పత్రిలో చేర్చారు.

ఇజ్రాయిల్ కు రష్యా హెచ్చరిక

టెల్‌అవీవ్, మే 29 : సిరియా విషయంలో జోక్యం చేసుకోవద్దని రష్యా ఇజ్రాయిల్‌ను హెచ్చరించినట్లు ఇక్కడి అధికారవర్గాలు వెల్లడించాయి.

గురువారంనాడు 'టాస్' చేసిన ప్రకటనను బట్టియే ఈ కొత్త హెచ్చరికకూడా ఉన్నట్లు తెలుస్తోంది. జోర్డాన్‌లో బ్రిటన్, అమెరికా మున్నగు కొన్ని ప్రశ్నలు ఇక్కడ చేరి సిరియా ప్రభుత్వాన్ని కూలదోసే యత్నాన్ని చేస్తున్నాయని రష్యా అందులో ఆరోపించింది.

గుంటూరులో మళ్లీ ఘోర అగ్నిప్రమాదం

250 ఇళ్లు పరశురామప్రీతి

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, మే 29 : ఈ ఉదయం తిరిగి ఇక్కడి జూట్‌మిల్ ప్రాంతంలోను, ఆనందతీర్థ అగ్రహారంలోను అగ్నిప్రమాదాలు సంభవించి, 250 ఇళ్లు తగులబడిపోయినవి.

ముందు జూట్‌మిల్లు ప్రాంతంలో 100 ఇళ్లు తగులబడిపోయాయి. గాలి విపరీతంగా ఉండటంచేత పంటలు రైలుపట్టాలుదాటి ఆనందతీర్థ అగ్రహారంలో 150 ఇళ్లు దగ్ధమైపోయాయి. తెనాలి, చీరాల, నర్సారావుపేటల నుంచి అగ్నిమాపక యంత్రాలు వచ్చాయి. అవి, ఇక్కడవున్న రెండు అగ్నిమాపకయంత్రాలు కలసి మంటలను త్వరగా అదుపులోకి తెచ్చాయి.

అగ్నిమాపకదళంవారు, పోలీసుదళంవారు కలసి మంచిపని చేశారు.

కలెక్టర్ శ్రీ ఇ. శ్రీనివాసాచారి తగులబడిపోయిన ఇళ్లవారికి ఇంటికి రు. 50 లు, ఒక ధోవతి,చీర, మూడు రోజుల రేషన్ మంజూరు చేశారు. విన్న లాంక్కడ లాంళ్లు తగులబడిన ప్రాంతాలలో భోజనశాలలు ప్రారంభించి బాధితులకు భోజనసదుపాయాలు ఏర్పాటు చేశారు.

ఆరండల్‌పేట, బ్రాడీపేటలలో బట్టల వర్తకులు చీరలు, దోవతులు సమాలుచేసి బాధితులకు పంచిపెట్టారు.

ఈరోజు కృష్ణా జిల్లాలోనూ 1000 మందికి [illegible] పెట్టారు. సచివాలయ విజ్ఞమంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య, స్థానికి వారు కొద్దిగా నిప్పు అంటగలయిన దా.

సంస్థలమంత్రి శ్రీ చెంచురామానాయుడు అచ్చంపేట వెడుతూ, ఇక్కడ ఆగి అగ్నిప్రమాదానికి గురియైన ప్రాంతాలు చూచి బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం తగు సహాయాలు చేస్తుందని చెబుతూ పాసుబుకులు ప్రకటించారు.

గుంటూరు, విజయవాడవంటి ప్రదేశాలలో అగ్నిప్రమాదాలు తరచు సంభవిస్తుండటంచేత ఇంకా మూడు, నాలుగు ఫైర్ ఇంజన్లు ఏర్పాటు చేయాలని, ఈ పట్టణాలకు రెండు, మూడు ఏమూలకనీ అన్నారు.

ఇక్కడ ఇదివరకెన్నడు లేని పరిస్థితి అగ్నిప్రమాదం జరిగి ఉండనందున, ప్రజలలో ఇప్పుడు భీతి ఏర్పడిపోయింది. రాత్రిళ్ళు నిద్రలేకుండా కాలం గడుపుతున్నారు.

గోల్డెన్ టుబాకో కంపెనీవారు ఇంటికి 30 బొంగుల చొప్పున 120 ఇళ్లకు పంపిపెట్టారు.

కలకత్తా, మే 29 : అమెరికా సహకార కేంద్రంముందు నిన్న సాయంత్రం ప్రదర్శనలు జరుపుతున్నవారు రాళ్ళు విసరటంవల్ల ఒక అసిస్టెంట్ కమిషనర్‌తోసహా నలుగురు పోలీసు అధికారులు గాయపడ్డారు.

అతివాద కమ్యూనిస్టుపార్టీ ఏర్పాటు చేసిన 'వియత్నాం దినం' సభ అనంతరం, వామపక్షాలు సమాచార కేంద్రంవద్దకు వచ్చారనీ, దక్షిణవియత్నాంలో అమెరికా తన్నులను, భారత్ వైఖరిని విమర్శిస్తూ నినాదాలు చేశారనీ పోలీసులు చెప్పారు. కేంద్రమంత్రి [illegible] వారు కొద్దిగా నిప్పు అంటగలయినదా.

అమ్మకము

రైడింగ్ లోలర్సులో డబుల్‌డెమ్మి పిలిండర్. వార్‌ఫిడేల్ డాన్స్ అమ్మకమునకు కలదు వివరములకు: బార్డ్, 382, ట్రిప్లికేన్ హైరోడ్డు, ట్రిప్లికేను, మద్రాసు—5 వకు వ్రాయగోరదమైంది.

పుస్తకములు

రూ పున కమ్ముల పెట్టురు 5—50. (1) కొక్కోక శాస్త్రం (2) నవాగ్రత్ (3) యుంబన వక్తృతులు (4) 84 ఆసనములు (5) రహస్య పోటో అల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/—. పోస్టేజి, ప్యాకింగ్ ఆదనం. ఇప్పుడ్మలో వ్రాయండి.
SULEKHA TRADERS.
(APD-7) Beat no. 13. Aligarh

జవహర్‌లాల్ నెహ్రూ మెడికల్ కాలేజి, బెల్గాం
(మైసూరు రాష్ట్రం)
కావలెను

జూన్, 1966 నుండి ప్రారంభింపబడనున్న ఎం.బి.బి.ఎస్. కోర్సులకు ఎస్.సి. పార్ట్ 1 కోర్సులో ఖాళీగా వుండిన వారిచే సీట్లు భర్తీచేయుటకు దరఖాస్తుల కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్‌ను కాపీకై రు.11.30 (దరఖాస్తు ఫారమునకు రు. 10— మరియు ప్రాస్పెక్టస్ కాపీ మరియు పోస్టేజీ రు. 1.30 చెల్లించి ఈ క్రింది వంతెకుముదారుని లఫీసునుండి పొందవచ్చును.

కర్నాటక్ యూనివర్సిటీయందు లేక కర్నాటక్ యూనివర్సిటీకి సమానమైన ఏ ఇతర గుర్తింపబడిన యూనివర్సిటీయందు ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు బైయాలజీతో ప్రీ యూనివర్సిటీ సైన్సు పరీక్ష పాసైన విద్యార్థులు మరియు దీనికి సంబంధించిన సైన్సు, గ్రూపు వందు 45% మార్కులకంటే తక్కువ కాకుండా మార్కులు పొందిన విద్యార్థులు దరఖాస్తు చేయుటకు అర్హులు.

అన్ని విధముల భర్తీచేసిన దరఖాస్తు ఫారములతోపాటు రు. 5,020/—లకు క్రాస్డ్ డిమాండు డ్రాఫ్టును 10 జూన్, 1966 తేదీనగాని లేక అంతకు పూర్వంగాగాని చేరునట్లు ఈ క్రింది సంతకపుదారునికి పంపవలెను.

డాక్టరు వి వి బుగ్గిమని,
వైస్‌ఛాన్సిలర్,
బెల్గాం, 7-5 66 | బోర్డ్ ఆఫ్ మేనేజిమెంట్, కె. ఎల్. ఇ. సొసైటీ బెల్గాం.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లి.,
యూనిట్ : రామచంద్రపురం,
హైదరాబాద్—32.
(ఆహ్వానపత్రికలు)
చెందు నోటీసు నెం. 1/66.
పాపులు అర్హతకు ఇవ్వబడును

మూడు సంవత్సరములపాటు ఈ క్రింద తెలిపుడేసిన కొట్లను (షెడ్స్) పెట్టుకొనుటకు ఆలాట్‌మెంట్ పొందుటకుగాను మంచి ఆర్థిక స్థితిమత గలిగి, ఆ యూ వ్యాపారములో మంచి అనుభవము కలిగిన పేరుపొందిన వ్యక్తులు నుండి దరఖాస్తులు ఈ క్రింది సంతకముదారు ని కి తేదీ 7—6—1966 సా. 3—00 గంటలలోగా చేరునట్లు కోరబడుచున్నవి. సదరు దరఖాస్తులను అదే రోజు సా. 3—15 గంటలకు అడ్‌హాక్ టెండర్ కమిటి అధ్యక్షులచే తెరువబడును. ధరావతు సొమ్ముగా రు. 200/— లను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ పేరున వగదునుగాగాని లేక డిమాండ్ డ్రాఫ్టుద్వారా చెల్లించవలెను. లీజుయొక్క షరతులు, నిబంధనలుగల డాక్యుమెంట్లు ఖరీదు రు. 5/— టెండర్ సెంటర్‌లో : షెడ్లు

(1) తెప్పల కంపెనీ 2
(2) పాత్రలు, గృహోపకరణములు. 1
(3) జనరల్ స్టోర్ 1
(4) రెడిమేడ్ డ్రెస్ 1
(5) హైర్—పర్చేస్ షాప్—లేడీయోలు వగైరా. 1
(6) హైర్‌పర్చేస్ ఫర్నిచర్ వగైరా 1
(7) టీ—క్రీక్ పార్లర్ టీ-బార్ 1
(8) పిన్ని, మాసి, నెయ్య సర్లు 1

నమీప ప్రదేశము— IV : షెడ్లు

(1) బంగలిపాపు 1
(2) బిస్కాలు అండ్ బేకరి 1
(3) బట్టలకొట్టు 1
(4) జనరల్ స్టోర్స్ 1

సమీప ప్రదేశము— I : షెడ్లు

(1) లాండ్రీ 1
(2) టైలర్ 1
(3) పుస్తకములు, వార్తాపత్రికలు 1
(4) కాఫీపానీషెడ్లు 1
(5) పూలు, పండ్లు దుకాణము 1

గమనిక :
1. ధరావతు సొమ్ము లేని దరఖాస్తులు నిరాకరించబడును.
2. ఏ దరఖాస్తునైనా లేక అన్నింటిని ఏ కారణము తెలుపకయే నిరాకరించుటకు ఈ క్రింది సంతకపుదారునికి అధికారము కలదు.
3. అలాట్‌మెంట్ షరతులుగల డాక్యుమెంట్లు 28 6 66 నుండి 6 6—66 వరకు ఆఫీసు పనివేళలలో అన్ని పనిదినములు అమ్మబడగలవు. వీటి ఖరీదు క్రింద ఆఫీసు కౌంటర్‌నందు రు. 5/— చెల్లించవలెను.
4. లీజు షరతులు, నిబంధనలు పొందు ద్వారా ఎంపికయినవారు పోస్టేజి ఖర్చులకు ఒక్కొక్క పెట్టుకు అదనముగా రు. 2/— చొప్పున డాక్యుమెంట్లు ఖరీదులోపాటు చెల్లించవలెను.
5. అలాట్‌మెంట్ లీజు ఇండెంట్ లో పెన్నిన షరతులకై వేచి యుండుట.

(సం) టి డి కృష్ణమూర్తి
ప్రెసిడెంట్, అడ్‌హాక్ టెండర్ కమిటి

విజయనగరంలో ఆహారపరిస్థితి

పూర్తి రేషనింగు అమలు పరిచాలని తీర్మానం

విజయనగరం, మే 27 : విజయనగరం పట్టణంలో పూర్తి రేషనింగు (స్టేట్యూటరీ రేషనింగ్) వెంటనే అమలుపరచాలనీ, అలా చేయలేని పక్షమందు ప్రస్తుతం ఈ రెవిన్యూ డివిజన్‌కి సరఫరా వస్తున్న వెలవారి బియ్యం నిన్నటి 2600 టన్నులనుంచి, 3000 టన్నులకు వెంటనే పెంచాలని "కోరుతూ ఈ నెల 19న ఇక్కడ జరిగిన విజయనగరం డివిజనల్ ఫుడ్ కమిటీ సమావేశంలో తీర్మానించారు. పట్టణంలో బియ్యం సరఫరాకుగాను మరికొంత మంది సిబ్బందికి మంజూరు చేయవలసినదిగాకూడా తీర్మానించారు. సమావేశానికి సబ్ కలెక్టరు శ్రీ ఎస్.ఆర్. గోవిందరాజులు అధ్యక్షత వహించారు.

విజయనగరం రెవిన్యూ డివిజన్ (విజయనగరం, శృంగవరపుకోట, చోడవరంతాలూకాలు) లో ఆహార సరఫరాకు సంబంధించిన ఈ క్రింది వివరాలను శ్రీ గోవిందరాజు సభలో తెలియచేశారు. ప్రస్తుతం ఈ డివిజన్‌కి 2600 టన్నులు బియ్యం వెలకు ఈడుబడుతున్నాయి. ఇందులో 1700 టన్నులు గ్రామీణప్రాంతాలకూ, 900 టన్నులు పట్టణ ప్రాంతాలకూ సర చేయబడుతున్నాయి. విజయనగరం పట్టణానికి 600 టన్నులు ఇందులో ప్రత్యేకించబడుతున్నాయి. ఈ 600 టన్నులకే మార్కెట్టులకుఇచ్చిన 8000 కార్డులకు చవుక దుకాణాలద్వారా సరఫరా చేయుటకు 200 టన్నులు, కన్‌స్యూమర్సు కోఆపరేటివ్ స్టోర్స్‌కి ఇతర సంస్థలకి సరఫరాచేయుటకు 111 టన్నులుబేసా మిగిలిన 189 టన్నుల బియ్యం విజయనగరంలో సివిల్ సప్లయి ఆఫీసర్ వారుగారు తన ఇష్టానుసారం, ధరకాస్తులు పెట్టుకున్న పురవరులకు పర్మిట్లద్వారా మంజూరు చేయడానికి ఏర్పాట్లు చేయబడినట్లు వెల్లడి చేయబడింది. ఈ సంవత్సరం ద్వారా మాటికి 77 శాతం వంతుల ఇవ్వబడు (60,000) బియ్యం అందుతున్నాయని తెలియజేయబడింది. త్వరలోనే మరి 3000 కార్డులు కార్మికులకు మంజూరు చేయబడతాయనికూడా తెలియజేయబడింది.

ఎనిమిదివేలకార్డులకు బియ్యం అమ్ముటకు 5 కోట్లు మాత్రమే ఉండటవలన కార్మికులు నాలుగు అయిదు గంటల కాలం కొట్ల ఎద్ద నిలువవలసి వస్తున్నదని, పర్మిట్లద్వారా కొనే బియ్యం బస్తాలో 74 కె.జి. లకి బదులు అయిదు, ఆరు, కె.జి.లు బియ్యం తక్కువ ఉంటున్నాయని అంధ్రపత్రిక్ విలేకరి ఫిర్యాదు చేయగా, ఈ విషయం సత్వరంగా పరిశీలించబడుతుందనిసబ్‌కలెక్టరుతెలియజేశారు.వ.వి.)

—:o:—

సోషలిస్టు ఘోరం

కాకినాడ, మే 23: స్వార్థపరులను, బ్లాక్ మార్కెట్ చేసేవారిని, సమాజ విరోధులను సోషలిజాన్ని వ్యతిరేకించేవారిని కాంగ్రెసుమండి తొలగించాలని కోరుతూ ప్రవేశపెట్టబడిన తీర్మానం పై రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పోరం నేడు ఆసంపూర్తివల్ల జరిగింది.

కాంగ్రెసులో గల యిటువంటి శక్తులు ప్రభుత్వంలోనూ, పార్టీలోను చలుకుబడి సంపాదిస్తున్నాయని తీర్మానంలో పేర్కొన్నారు.

విజయవాడ అగ్నిప్రమాదాలు కేవలం యాదృచ్ఛిక సంఘటనలే

పోలీసు దర్యాప్తుపై ఐ. జి. ప్రకటన: విద్రోహచర్య అనటానికి సాక్ష్యం లేదని వివరణ

విజయవాడ, మే 28 :

విజయవాడలో మే 10 వ తేదీనుండి నిన్నటి వరకు జరిగిన 4గ అగ్నిప్రమాదాలలో 44 కేవలం ప్రమాదవశాత్తు జరిగినవేనని తమ దర్యాప్తువల్ల తేలిందని ఆంధ్ర ప్రభుత్వ పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎ కె సంబ్రియార్ యీ రాయంత్రం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ప్రకటించారు

మిగతా రెండు సంఘటనల విషయంలో ఒకటి బావాతోటలో ఒకరమ ప్రాగి, ఒగాదల మూలంగా తన పొరుగువాని ఇంటికి నిప్పు అంటించాడని అన్ని అరెస్టు చేయటం జరిగిందని వివరించారు. మరొక సంఘటనలో ఒక వ్యక్తి తమ అత్తెకు పుట్ట ఇంటిలో సామాను అయిట పడేసి ఆ ఇంటికి నిప్పు అంటేస్తే తనకు శత్రువు అయిన తన పొరుగు ఇంటికి నిప్పు అటుకుంటుందన్న పుట్టేలంతో నిప్పు అంటించటానికి ప్రయత్నిస్తుండగా పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారన్నారు. ఈ రెండు చోట్లా మరుగుగా జరిగిన సంఘటనలే తప్ప ప్రయత్న పూర్వకంగా ముందు కొందరు కలసి సంఘటితశక్తితో చేసినవి కావని స్పష్టం చేశారు.

విజయవాడ పరిసరాలో 4 సంఘటనలలో అరెస్టులు జరిగాయని ఆ వాలుగింటో కూడా స్థానిక తగాదాలే కారణం అన్నారు.

మరో 6 సంఘటనలలో ఇంకా దర్యాప్తు జరుగుతోందన్నారు.

విజయవాడ పట్టణంలో జరిగిన 46 సంఘటనలలోను 16 అసలు సంఘటనే అని నిర్ధారించుకునేవే కాని అక్కడ అసలు ఏమీ జరగలేదని ఎవ్వరు పాటించేవి కావన్నారు. మిగతా 30 విషయంలో 9 సంఘటనలు చాలా చిన్నవని ఒక గుడిసె తగులబడిన సంఘటనలే అన్నారు. మిగతా వాటిలో 4 సంఘటనలు విద్యుచ్ఛక్తి షార్టు సర్క్యూటువల్లనని గమనిస్తే ఈ వాలుగింటిలో ఒకటి సక్రమ లమోదం పొందని తీగెలవల్ల అని నిర్ధారణ చేశారు.

ఈ ప్రమాదాలలో విజయవాడ పట్టణంలో 20 మంది చనిపోయారని, విజయవాడ పరిసరాలో 6 గురు మరణించారని ప్రకటించారు.

ఈ నిజ జరుగుతున్న ప్రమాదాలు ఎక్కువగా జరగటం, జనసమ్మర్దం కలగటం ప్రత్యేకత అన్నారు. ఇదిఆంధ్ర ప్రాంతంలో అన్ని చోట్లా కనిపిస్తున్నదని, ఒక్క విజయవాడలో మాత్రమే కాదన్నారు. ఈ సంవత్సరం ఇంత ఉష్ణోగ్రత ఇన్ని రోజులపాటు వుండటం ఇందుకు కారణం కావచ్చు అన్నారు. గత రెండు సంవత్సరాలలో పట్టణంలో గుడిసెల సంఖ్య పెరిగి పోవటం కూడ ఈ దేశంలో ఎక్కువ ప్రమాదాలు జరగటానికి కారణం కావచ్చు అన్నారు.

10, 11 తేదీలలో జరిగిన సంఘటనలు విశదపరుస్తే మిగతా సంఘటనలు పట్టించుకోవలసినంతవికావని ఆ రెండు రోజులలో జరిగిన చాలా ఘోరమైన ప్రమాదాలే అన్నారు. కంచకపర్లలో మొదటి రోజు జరిగిన ప్రమాదం విద్యుచ్ఛక్తి షార్టు సర్క్యూటువల్ల జరిగిందని స్పష్టం చేశారు.

మొత్తం మీద 1964 సంఘటనలు ఈ సంవత్సరం జరిగిన వానికి పోలికలేదని, వంత పోలీసు బందోబస్తు వుంటే, ప్రజలు ఇంత అప్రమత్తులై వుండగా ఎవరో వచ్చి పగటిపూట నిప్పు అంటించటానికి ఎలాగు సాహసించగలరు? అని ప్రశ్నించారు.

విజయవాడ పట్టణంలో 1964 నవంబరులో 21 ప్రమాదాలు, 65 సంవత్సరంలో 29 ప్రమాదాలు జరిగాయని అందువల్ల ఈ ప్రమాదాల సంఖ్య సంవత్సరంసంవత్సరానికి ఎక్కువవుతున్నాయని వివరించారు.

అక్షరూపాలుకలిగిన ఆస్తి నష్టం అయిన సంఘటనలు కాని, ప్రాణనష్టం సంభవించిన సంఘటనలు కాని ఈ సంవత్సరం కృష్ణా జిల్లాలో 8 వున్నాయని, శ్రీకాకుళం, బిల్లా 4, విశాఖ పట్టణం జిల్లాలో 5, పశ్చిమ గోదావరి జిల్లాలో 6, గుంటూరు జిల్లాలో 6 జరిగాయని అయన వివరించారు.

విశాఖ పట్టణం జిల్లా పరిసర పట్టణంలో ఇటీవల 1400 గుడిసెలు తగులబడి ఒకటిన్నరలక్షల రూపాయలు ఆస్తినష్టం కలిగిందన్నారు.

సరిహద్దులో దొంగరవాణా నిరోధానికి కఠిన చర్యలు

భారత్-పాక్ పోలీసు అధికారుల సమావేశంలో అంగీకారం

అమృత్‌సర్, మే 28: ఉభయదేశాల మధ్య దొంగరవాణా జరుపుతున్నవారిపై కఠిన చర్యలు గైకొనాలని భారత్ పాకిస్తాన్ సరిహద్దు పోలీసు ఉన్నతాధికారులు నేడు వాఘాసరిహద్దు పాకిస్తాన్ భూభాగంపై నిన్న సమావేశమై నిర్ణయించారు.

ఈ సమావేశం మూడు గంటలసేపు జరిగింది.

దొంగరవాణాను అరికట్టటానికి రెండు ప్రాంతాలలో నెరాలను పూనుకొంటున్నవారిపై కఠినచర్యలు గైకొనటానికి సరిహద్దు సమావేశంలో నిర్ణయించారు. గతంలో దాని తప్పు సరిహద్దు దాటి వెళ్ళిన వస్తువులను తిరిగి అప్పగించాలనికూడా వారునిర్ణయించారు.

భారతసరిహద్దు పోలీసులు 9 వస్తువులను పాకిస్తానీలకు అప్పగించారు. వారు కూడా అదే సంఖ్యలో వస్తువులు అప్పగించారు.

దొంగరవాణాను అరికట్టటానికి రెండు ప్రాంతాలలో నెరాలను పూనుకొంటున్నవారిపై కఠినచర్యలు గైకొనటానికి సరిహద్దు సమావేశంలో నిర్ణయించారు. వీక్షించారని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

——:o:——

ధూలియాలో పోలీసులతో ప్రదర్శకుల ఘర్షణ

70 మందికి గాయాలు : 280 మంది అరెస్టు

బొంబాయి, మే 28—ధూలియా పట్టణంలో నేడు ఉదయం పోలీసులకు, ప్రదర్శకులకు మధ్య జరిగిన సంఘర్షణలో పలువురు పోలీసులతో సహా 70 మంది గాయపడ్డారు. 280 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

విద్యుచ్ఛక్తి సరఫరాలో అంతరాయంవల్ల, పని నిలువుదలకు నిరుద్యోగానికి దారి తీస్తున్నందుకు ప్రజలు నిరసన ప్రదర్శనం జరిపారు.

శ్రీ ఎస్. మాండ్లే, డాక్టర్ చౌధురి అనే ఇద్దరు కమ్యూనిస్టు వాయకుల వాయకత్వాన 200 మంది కార్మికులు నేడు ఉదయం జిల్లా కలెక్టరు కార్యాలయం ప్రవేశించి,విద్యుచ్ఛక్తి సరఫరాకు పోలీసు పాండాలని యత్నించారు. ప్రదర్శకులను అడ్డగించాలని పోలీసులు యత్నించటం సంఘర్షణకు దారి తీసింది.

అసెంబ్లీ పార్లమెంటుకు చేనేత కాంగ్రెసు పోటీ

తూర్పు గోదావరి జిల్లా సంఘం నిర్ణయం

పెద్దాపురం, మే 25 : మే 25వ తేదీన పెద్దాపురంలో శ్రీ కాడ అప్పారావుగారి అధ్యక్షతను జిల్లా చేనేత కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరుపబడినది. జిల్లా చేనేత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ఆల్లిక చిదంబరభద్రం గారు సభను ప్రారంభిస్తూ వచ్చే జనరల్ ఎన్నికలలో చేనేతవారు తమనమలకు పోటీ చేయవలసిన అవసరాన్ని గురించి వివరించిరి. శ్రీ ఆల్లిక సుబ్బన్నగారు మాట్లాడుతూ వెంటనే రిజేటు కాంక్షన్‌చేయించవలసినదని అంధ్ర ప్రభుత్వమువారిని కోరిరి.

1967 జనరల్ ఎన్నికలకు పెద్దాపురం, జగ్గంపేట, రామచంద్రపురం, పిఠాపురం, రాజోలు అసెంబ్లీ స్థానాలకు, రాజమండ్రి పార్లమెంటు స్థానమును చేనేతవారు పోటీయటకు నిర్ణయించిరి. శ్రీ ఆల్లిక చిదంబరభద్రంగారు నేటి విందు తర్వాత సరిహద్దు దాటి వెళ్ళిన వస్తువులను తిరిగి అప్పగించాలనికూడా వారునిర్ణయించారు.

భారతసరిహద్దు పోలీసులు 9 వస్తువులను పాకిస్తానీలకు అప్పగించారు. వారు కూడా అదే సంఖ్యలో వస్తువులు అప్పగించారు.

దొంగరవాణాను అరికట్టటానికి రెండు ప్రాంతాలలో నెరాలను పూనుకొంటున్నవారిపై కఠినచర్యలు గైకొనటానికి సరిహద్దు సమావేశంలో నిర్ణయించారు. వీక్షించారని అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

——:o:——

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్

విజయవాడ రాక

విజయవాడ, మే 28: కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ నాడార్ ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి, కేంద్రపారిశ్రామిక మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆంధ్ర ప్రభుత్వ అటవీవ్యవసాయశాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డితో నేడు యీ రాత్రి మద్రాసు మెయిలులో కాకినాడనుండి యిక్కడికి విచ్చేశారు.

వారికి స్టేషన్‌వద్ద కేంద్రమంత్రి శ్రీ కె. రఘురామయ్య, సిటీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు, మున్సిపల్ చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ మొదలగువారు స్వాగతం యిచ్చారు.

శ్రీయుతులు కామరాజ, కాసుబ్రహ్మానందరెడ్డి, కొత్తరఘురామయ్య కలసి ముందు కారులో ప్రభుత్వ అతిథి గృహానికి వెళ్లారు. వెనకాల కారులో శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి, ఎ. సి. సుబ్బారెడ్డి వెళ్లారు.

శ్రీ కామరాజ రేపు ఉదయం ఆంధ్ర రత్న స్మారక కుటీరానికి శంకుస్థాపన చేయటానికి చీరాల వెళుతున్నారు.

కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, కేంద్రమంత్రి కొత్త రఘురామయ్య యీ రోజు తెల్లవారుజామున ఢిల్లీనుండి యిక్కడికి విచ్చేశారు.

ఈ ఉదయం వారు యిక్కడ అగ్ని ప్రమాదాలు గురి అయిన ప్రాంతాలను చూచి అక్కడ నిర్వాసితులైన వారికి తమ సానుభూతి అందచేశారు.

"హృదయవిదారకమైన దృశ్యాలు" అని రఘురామయ్య ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.

వీరితోపాటు కాంగ్రెసు అధ్యక్షులు కామరాజతో కలసి రేపు ఉదయం ఆంధ్రరత్న స్మారక కుటీరానికి శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొనటానికి చీరాల వెళుతున్నారు.

కాకినాడనుంచి నాయకుల పయనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కాకినాడ, మే 28: కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ నేటి సాయంత్రం ఇక్కడి నుంచి చీరాలు అయలుదేరి వెళ్లారు. శ్రీ సంజీవరెడ్డి కర్నూలుకు, శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజమండ్రికి బయలుదేరారు. శ్రీ అతుల్యఘోష్ మద్రాస్ వెడతారు.

రాష్ట్రంలో డీసెల్ ఆయిల్ సరఫరాకు కొత్త ఏర్పాట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 28—పిర సరఫరా అధికారులు తదితర అధికారులు నేడు సమావేశమై రాష్ట్రంలో కిరసనాయిలు, డీసెల్ ఆయిలు, తేలికపాటి డీసెల్ ఆయిలు పరిస్థితి గురించి చర్చించారు.

ఇండియన్ ఆయిల్ కంపెనీ (ఐ. ఒ. సి.), తదితర ఆయిల్ కంపెనీలు రాష్ట్రానికి అవసరమైన వైట్ డీసెల్ ఆయిల్ సరఫరా చేయమని అడగాలని సమావేశంలో నిర్ణయించారు.

పౌర సరఫరాల కమిషనరు శ్రీ బి. పి. ఎల్. గ్రేసీ కూడా సమావేశానికి హాజరయారు. కిరసనాయిలు విషయంలో ఎంపీడీ మెరుగుగా జరుగుటకుగాను ప్రతి జిల్లాకుకోటా లను నిర్ణయించారు. భారత ప్రభుత్వం నిర్ణయించిన కోటా ప్రకారం రాష్ట్రమునకు నెలకు 13,600 టన్నుల కిరసనాయిలు లభ్యం అవుతుంది.

గత సంవత్సరం ప్రతి జిల్లాలో పరిశ్రమలు అయిన మొత్తం కిరసనాయిలు అధికంగా జిల్లాలకు కోటాలు నిర్ణయించటం జరిగిందని ఒక ప్రతినిధి పేర్కొన్నారు. దీని ప్రకారం హైదరాబాద్ జిల్లాకు అత్యధిక కోటా అభిస్తుంది.

తేలికపాటి డీసెల్ ఆయిల్ విషయంలో కూడా, కొరతగా వున్నదన్న ఫిర్యాదులలేకుండా చేయటానికి త్వరలో జిల్లాల వారీగా కోటాలు స్థిరీకరించాలని సమావేశంలో నిర్ణయించారు.

మండలిలో కాశ్మీర్ ప్రస్తావన తాష్కెంట్ ఒప్పందానికి విరుద్ధం

పాక్ వైఖరిపై చాగ్లా వ్యాఖ్య

బొంబాయి మే 28: భారతదేశంలో కాశ్మీర్ సమస్యను తీసి ప్రవేశపెట్టడం తాష్కెంట్ ఒప్పందానికి విరుద్ధం అని ఆంధ్ర విద్యామంత్రి శ్రీ యం. సి. చాగ్లా పేర్కొన్నారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ "జమ్మూకాశ్మీర్ ఆక్రమణలో పెంపొందించబడిన ఉద్యమాన్ని అణచివేయటం అనేదానిని ఉద్దేశించి" మాట్లాడినట్లు ఉటంకించారు.

"ఇదంతా సరిహద్దుల వెంబడి ఉద్రిక్తతలు ఉత్పన్నమయ్యేటట్లు చేయటం, పెరిగిన పరిస్థితులలో పాకిస్తాన్ ఉద్యోగులలో పాకిస్తాన్ ప్రజలలో ఆందోళన కలిగించే ప్రయత్నమే అయినట్లు కనిపిస్తున్నదని" చాగ్లా అన్నారు.

ఏ బయటి దేశం అంతర్జాతీయసమస్యలు లేకుండా సమస్యలు చర్చిస్తూ భారత్ పాకిస్తాన్‌లు వివాదాలను పరిష్కరించుకోవాలనే తాష్కెంట్ ప్రకటన ఉద్దేశించినది అయిన అన్నారు.

యితే పాకిస్తాన్ ఘర్షణను భద్రతా మండలిలో నివేదనప్రదేశ పెట్టాలని కొంట్టించినందుకు ఆ దేశం తాష్కెంట్ ప్రకటనను అంతమొందించినదే భావించవలసివస్తుందని అయన అన్నారు.

"పాకిస్తాన్ వచ్చి భద్రతామండలికి వెడితే క్రితంసారి వచనే భంగపాటు కలుగుతుంది. పాకిస్తాన్ అనుసరిస్తున్న పద్ధతులు వాదనలు మొండి పద్ధతుకు దేనికు కట్టిన చాయి" అని అయన అన్నారు.

"ప్రతిసారి కాశ్మీర్‌లో తిరుగు" అన్న కట్టుకథను పాకిస్తాన్ పేర్కొన్నది. ఈ సారి ఏ కొత్త కథను వెతుక్కుంటారో తెలియదు అని అయన అన్నారు.

శక్తివంతమైన సోషలిస్టు ఉద్యమం

పి యస్ పి. రాష్ట్ర మహాసభలో శ్రీ జనార్దనరావు విజ్ఞప్తి

కావలి, మే 28—అవినీతి పూరితమైన కాంగ్రెస్ పరిపాలనతో అధ్యాత్మికపు పునాదులను కోల్పోతున్న సమాజానికి మాలను నిలుపటం చూచేందు నిమిత్తం శక్తివంతమైన సోషలిస్టు ఉద్యమాలు అవసరమని రాష్ట్ర ప్రజాసోషలిస్టు పార్టీ ఎమ్మెల్యేలను ప్రారంభిస్తూ శ్రీ కె. జనార్దన్ రావు నే డక్కడ అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు :—కాంగ్రెస్ పేరుతో పాలకులున్ని ప్రజాధిక్కారమైన పని దానిలో కాంగ్రెసుకు విశ్వాసంలేదు. కాంగ్రెస్ పార్టీ పరిపాలన విరుద్ధమైన అధిప్రాయాలు, సిద్ధాంతాలు కలవారి సమూహం. పేరుకు అధికార వ్యామోహంతోనే వారంతా ఒకచోట చేరారు.

సోషలిస్టు భావాలు కల కాంగ్రెస్‌వాదులు ప్రజాసోషలిస్టు పార్టీలో చేరాలని ఆయన అభ్యర్థించారు. పి. యస్. పి. ఒక్కటే సోషలిజంతో విశ్వాసం కల పార్టీ అని చెప్పుకొనుటకు గర్వపడుతున్నా, సోషలిస్టు ఆదర్శాలను మాత్రం విడనాడలేదని ఆయన అన్నారు.

పి. యస్. పి. అధికారంలోకి వస్తే, ప్రభుత్వం నియంత్రణలోగా పరిణమించకుండా నివారించే విధిత్రం ఎన్నికైన ప్రజా ప్రతినిధులలో తొలగించే అధికారం ప్రజలకు ఇవ్వగలమని ఆయన అన్నారు.

పార్టీ ప్రయోజనాలకు ప్రభుత్వ యంత్రాంగాన్ని కాంగ్రెస్ ఉపయోగించు కొంటున్నదని ఆయన విమర్శించారు.

ఉరుదూ భాష అభివృద్ధికి ప్రభుత్వం ప్రజల తోడ్పాటు

విజయవాడ సభలో ప్రముఖుల విజ్ఞప్తి : అఖిల ఆంధ్ర ఉరుదూ సభలు ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 28: ఉరుదూ భాష పాకిస్తానీయులదని కేంద్రంలోని అన్ని రాష్ట్రాలలోను ఈ భాష మాట్లాడే వారు ఎక్కువగా కలరని, అయితే ఈ భాషను ఎంతగా ఆదరించినా లేదని, ఉరుదూ వికాసానికి అంతకు పోవాలని చేయాలని నేడిక్కడ ప్రారంభమైన అఖిలాంధ్ర ఉరుదూ మహాసభలో పాల్గొన్న పెంపురు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

ఆకిల ఆంధ్ర ఉరుదూ మజ్లిస్, ప్రాంతీయ సంఘం ఆధ్వర్యాన ఈ సభల ప్రారంభం జరిగింది. నేటి సభలకు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉరుదు విభాగం అధిపతి శ్రీ మహమ్మద్‌ఖాన్ అధ్యక్షత వహించారు. పార్లమెంటు సభ్యులు శ్రీ అక్బర్‌అలీఖాన్ మహమ్మదీయులకు ప్రారంభోపన్యాసం చేశారు.

విజయవాడ పురపాలక సంఘం అధ్యక్షులు ఉరుదూమహాసభల అహ్వాన సంఘం అధ్యక్షులు అయిన శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ సాగలో సన్మానమిస్తూ విజయవాడలో ఉరుదూమహాసభలు జరగడం ముదావహమని, ఈ నగరంలో 40 వేల వందికి పైగా ఉరుదూ భాషమాట్లాడేవారుకలరని, అక్కడ పెద్దు ఉరుదు పాఠశాలలు కూడా గలవని చెప్పారు. ఆంధ్ర జనాభాలో సుమారు 40 లక్షల మంది ఉరుదూ మాట్లాడేవారు కలరని. వారి మాతృభాష ఉరుదూ అయినా, గ్రామీణ ప్రాంతాలలో చాలమందికి వ్రాయడం, చదవడం రాదని, ఉరుదూ బోధనాభాషగా కల పాఠశాలలు అంతగా లేకపోవడమే దీనికి కారణమని అంటూ, ఉరుదూ భాషను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉరుదూను రెండవ అధికార భాషగా గుర్తించి దాని అభివృద్ధికి తోడ్పడుతవ్వుందుకు అభినందించారు.

ఈ సభలకు ప్రారంభోత్సవం చేయవలసిన కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు రాలేక పోయినందువల్ల అయన సందేశాన్ని శ్రీ అక్బర్‌అలీఖాన్ చదివి వినిపించారు.

ఉరుదూ భాష దీదు దశాబ్దాల కిందట ట్రిప్లికాణిలో భాషగా పుట్టినప్పటి కాలంలో వ్యాప్తికొచ్చినదని, అది పర్షియన్, సంస్కృత భాష ఎమ్మిళితమని, హిందువులలో కూడా ఉరుదూభాషలో రచనలు చేసిన ప్రముఖులు చాలమంది కలరని డాక్టర్ కె. ఎల్. రావు తమ సందేశంలో పేర్కొంటూ ఈ భాష వికాసానికి తోడ్పడవలసి వున్నదని అన్నారు. ఉరుదూ వ్యాప్తివల్ల జాతీయ భాష అయిన హిందీ కూడా అభివృద్ధి చెందగలదని అయన అన్నారు.

శ్రీ అక్బర్ అలీఖాన్ ప్రసంగిస్తూ ఉరుదూను రెండవ అధికార భాషగా ఆంధ్రప్రభుత్వం గుర్తించినదని ఇది జాతీయ సమైక్యతకు తోడ్పడగలదని అన్నారు. కాసనసభలలో ఉరుదూలో ప్రసంగించే పాక్కు కలిగినూ ఈ మేరకు చట్టాన్ని సవరించాలని కోరారు. ఉరుదూ అభివృద్ధికి ఆంధ్రప్రభుత్వం చేస్తున్న కృషిని అయన ప్రశంసించారు.

డాక్టర్ మహమూద్ అధ్యక్షోపన్యాసమిస్తూ పెద్ద ఎత్తున విజయవాడలో ఉరుదూ సభలు జరగడం సంతోషకరమని అన్నారు. దేశభాషలలో ఉరుదూకు ఉన్నత స్థానం కలదని ప్రతి రాష్ట్రంలో ఉరుదూ మాట్లాడేవారున్నారని ఉరుదూ అభివృద్ధిని అఖిలభారత సమన్వయ తీరుకొని పరిశీలించాలని ,ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, ఆంధ్ర, మైసూరు, ఢిల్లీలలో ఉరుదూ మాట్లాడేవారు అధికంగా కలరని, ఈ భాష వికాసానికి ప్రభుత్వం ప్రజలు తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు మాట్లాడుతూ ఇరుదూ

...సత్రాలు వృద్ధ బౌద్ధ సన్యాసిని ఆత్మాహుతి

...నుత్నాంలో సైనికపాలనపై నిరసనగా

హల్యా, (దక్షిణవియత్నాం,) మే 29 : ...నుత్నాంలో సైనిక ప్రభుత్వంపట్ల దాసికి అ మెరికా మద్దతునిస్తున్న ...ప్రభుత్వపట్ల నిరసనగా, 55 సం॥ ల బౌద్ధ సన్యాసిని విన్న ...యిం యిక్కడి బౌద్ధాలయంలో శరీరంపై పెట్రోలు పోసు...ని మంటలు కాపాడుతూ లయిపోయింది. ఆమె అప్పటికే రెండు ...బులుగా నిరాహారదీక్ష చేస్తూ వున్నది.

...ఆత్మాహుతికి దేవాలయ సీనియర్ ...గ్రహులు అనుమతి ఇవ్వలేదని తెలు...పే పేరు తిచమాతాన్‌క్వాంగ్. తన ...పస్త్రాలపై పెట్రోలు పోసుకుని ...నీ మంటలు పెట్టుకున్నది. ఆమెకు ...గరంవాడు అమెరికా దక్షిణ కార్యా...మ్మడు ఆత్మాహుతికి అనుమతి ఇవ్వ...ను అని దేవాలయ ప్రధాన సన్యాసిని ...ను. ...ఇలా ఉండగా బౌద్ధ భిక్షువులకు ...న పేపలకు మధ్య, సైగాన్‌లో సంఘ...ం జరిగాయి. వారిపై బాష్పవాయు ...గంధపేన గోలనే తిరిగి సైనికులపై ...గించారు.

...ప్రజలు 5 వేల మంది పాల్గొన్న ...ప్రత్యేక ప్రదర్శనను తీసుకునిపోతూ ...ప్రభుత్వ సైనికులు వారిని అడ్డు...కారు. వారిపై ప్రయోగించిన బాష్పు...వులు లెక్కచేయక బౌద్ధులు సైని...కులపై ... పడేసినఇనుపముళ్లకంచెల ...లు ... డ తైటాయింపు చేశారు. ...ప్రదర్శనతాటైటాం ఎంపుగుంపులపై ...లు సారించి నిలబడ్డ బౌద్ధులు చలించ...వారితో చర్చలు జరిపేటందుకు ...ప్రభుత్వ ప్రతినిధులు సిద్ధపడే లా కా...మొన్న యిక్కడ చెప్పారు.

అలాగే కూర్చొని నిరశనవ్రతం చేస్తూనే సన్యాసులు ప్రకటించారు. ఇలోగా అక్కడ...దను మితవాదుల నాయకుడు తిచ్‌లాలవ పట్టారు.

అంతకుపూర్వం ఒక యువ బౌద్ధ సన్యాసి, ప్రభుత్వ వైఖరికి నిరసనగా తన వేలు నొక్క దానిని పరిచేసుకున్నారు.

...పాన్ పర్యటనకు ...ధులకు ఆహ్వానం

...ప్రదేశాంగాళ్ళ యోచన

...మే 29 : భారత జపాన్ ...ర్య తీసంబంధాలను పెంపొందిం...టంకు ... శ్రీమతి ఇందిరాగాంధీ ...ప్రదేశాలు సందర్శించాలని జపాన్ విదేశాంగ ...కార్యాలయం ... విన్నదని విదేశాంగ ...కార్యాలయ ... వెల్లడించారు. జపాన్ ...వార్తాసంస్థ ... తెలియజేసింది.

...ఇప్పటికిప్పుడు ... జపాన్ రాయబారి ...తరఫున ... జపాన్ రాయబారి ...భారత ప్రభుత్వం ...ఆహ్వానించింది. జపాన్ విదేశకార్యాలయం ...పేర్కొంటుంది.

...శ్రీమతి గాంధీ జపాన్ రావడానికి సిద్ధ...మయితే ... బహుశా వచ్చే ఏడాది ... ఈ పర్యటన సంభవం కావచ్చునని ...పేర్కొనబడుతున్నది.

...గుమతి అయిన ...మొక్కజొన్నపిండి ...లకు పంపిణీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

...హైదరాబాద్, మే 28: దిగుమతి అయిన ...మొక్కజొన్న పిండిని రాష్ట్రంలోని వివిధ ...ప్రాంతాలకు అహారసంస్థ శాఖ ద్వారా పంపిణీ ...చేయాలని నేడు జరిగిన పౌరసరఫరా తదితర ...శాఖల సమీక్షలో నిర్ణయించారు. ...సమీక్షకానికి పౌరసరఫరాల కమీషనరు ...శ్రీ. పి. ఎల్. గ్రేస్, అహార వ్యవసాయశాఖ ...కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. కాదర్, అహారసంస్థ ...కార్యనిర్వాహక మేనేజరు, శ్రీ పి. వి. రత్నం, ...తదితరులు పాల్గొన్నారు.

...జిల్లాలకంటే నల్గొండ, కరీం...నగర్, హైదరాబాద్ జిల్లాలకు ఈ మొక్క...జొన్న పిండి కోటాలు ఎక్కువగా ఉండ...టం తెలియజేయబడినది. జిల్లాలలో ...గ్రామాలుగా ఉన్న మైదాను పిండుల ద్వారా ...పంపిణీ చేయించవలసిన సమావేశంలో ...నిర్ణయించారు.

...తనాల సంఘానికి ...ఉద్యోగుల సంఘం ...జి పి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

...హైదరాబాద్, మే 29 : వేతనాల ...సంఘం కార్యదర్శికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ...ఉద్యోగుల కేంద్ర సంఘం లిఖిత ఒక ...పత్రం సమర్పించబడినది. అందులో ...ఉద్యోగుల కోరికలను వివరించటం జరిగింది. ...అందులో, ఈ దిగువ వేతన స్కేళ్ళు ...కోరబడినవి. జీప్—మోటార్ డ్రైవర్ ...110—4—150 సెలక్షన్ గ్రేడు ...డ్రైవర్లు 125—5—160 క్లీనర్లు ...2—100 ట్రాక్టర్ డ్రైవర్లు, ...లోడర్ డ్రైవర్లు 120—5—155 ...సీనియర్ అపరేటర్ 110—4—150, ...జూనియర్ అపరేటర్ 90—3—120, ...పర్సు 90—3—120, వాల్వర్స్ 75—...91, వెల్డర్స్ 110—4—150, రాక్...అపరేటర్లు 110—4—150.

...న్యూఢిల్లీ, మే 28 : పంజాబ్‌లో ...పని ...అసిస్టెంట్ గార్డెన్ ఇంజనీరు ...ట్రాక్టరుదిగ్గర ...ఎంచం తీసుకొంటూ ...పట్టబడ్డాడు. ఇక్కడకు అందిన ...సమాచారం తెలుస్తున్నది.

...ఆంధ్ర నేర్పాయ్ ... విభాగంవారు ఈ ...పట్టుకున్నారు. ... దర్యాప్తు జరుగు...చున్నది.

స్వల్ప కాల బి. ఇడి. శిక్షణ తరగతులు

సీట్ల కేటాయింపులో వివాదం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 28 : సికింద్రాబాద్ ఉపాధ్యాయులను స్వల్పకాలిక బి.ఇడి. తరగతులలో చేర్చుకొనే విషయంలో ఏర్పడిన వివాదం ఇంకా కొనసాగుతున్నట్లే కనిపిస్తున్నది.

సికిందరాబాద్ ఉపాధ్యాయ శిక్షణాపాఠశాల, తదుపరి పట్టభద్రులైన అధ్యాపకులనిమిత్తం ప్రభుత్వ ట్రైనింగ్ కళాశాలల్లో, ఈ స్వల్ప కాల శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. సీనియారిటీ ప్రాతిపదికపై డి. పి. వి. అభ్యర్థులను నిర్ణయిస్తుండేవారు. అలాగే ఈ నిమిత్తరం లదనపుసీట్లు ఏర్పరచుకుంటూ, ఈ తరగతులలో భాషాపండితులకు, వ్యాయామ అధ్యాపకులకు, వృత్తివిద్య అధ్యాపకులకు కూడా స్థానం కల్పించాలని కళాశాలల ప్రిన్సిపాల్స్ నిర్ణయించారు.

జిపిర్‌బాగ్ ట్రైనింగ్ కళాశాలలో ప్రవేశాలకు మే 21 ఆఖరు తేదీ. 200 మంది అధ్యాపకులు నిర్ణయానికై అర్జీలతో ఎదురుచూస్తున్నారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ వి. పి. రామనాథం విద్యాశాఖ ఉన్నతాధికారులను కలుసుకొని, ప్రభుత్వ ఉత్తర్వులిత్యా సెకండరీ గ్రేడ్ బేసిక్ ట్రైనింగ్ పొందినవారిని మాత్రమే ఈ తరగతులలో చేర్చుకోవాలని కోరారు.

తదనుగుణంగా ట్రైనింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందనీ, ప్రభుత్వం నిర్ణయించిన అభ్యర్థులు మే 23 న కళాశాలకు హాజరుకావలసిందిగా, జిపిర్‌బాగ్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాల్స్ వారిని కోరారని తెలుస్తున్నది.

సెకండరీగ్రేడ్ బేసిక్ ట్రైనింగ్ పొందిన అధ్యాపకులను జిపిర్‌బాగ్ కళాశాలలో చేర్చుకోనివక్షంలో తాము నిరాహారదీక్ష ప్రారంభించగలమని నిర్ణయించబడిన అభ్యర్థులలో ఒకరైన ప్రాథమిక పాఠ్యపుస్తకాధ్యాపకుడైన శ్రీ ఎ. డి. రాజమణులు విద్యామంత్రికి తెలియజేశారు.

"ఇందిర ప్రభుత్వం విఫలమైంది"

మితవాద-దక్షిణపంథా నిస్సుపార్టీకారాందర్శివిమర్శ

వామపక్షాలతో పొత్తుకు సి.పి.ఐ. యత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 29: శ్రీమతి ఇందిరా గాంధి నేతృత్వాన ఆభివృద్ధి నిరోధకశక్తులు" పత్రికకి లొంగిపోయి, సోషలిజాన్ని నిస్సారమైనదిగా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని మితవాద కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. రాజేశ్వరరావు నిశితంగా విమర్శించారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి హయాంలో కంటే శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో అభివృద్ధికర విధానాలు బాగా బలహీనమవుతున్నాయనీ, కూడా శ్రీ రాజేశ్వరరావు ఈ ఉదయం పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తెల్పారు. మద్రాసు ఎరువుల కర్మాగారం వ్యవహారాన్ని కొన్ని నిత్యావసరవస్తువులపై కంట్రోళ్లు ఎత్తివేయడాన్ని, ప్రభుత్వరంగ సంస్థలలో కూడా విదేశీ ప్రైవేటుసంస్థలు మెజారిటీ షేరులు కలిగి ఉండేందుకు అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని ముక్కుసూటిగా వెలువడిన వార్తను ఇందుకు ఉపపత్రులుగా ఆయన పేర్కొన్నారు. ధరల స్థాయిని అదుపు చేయలేకపోవటం శ్రీమతి గాంధి ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా ప్రదర్శిస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

దేశంలో నెలకొని ఉన్న రాజకీయ పరిస్థితి దృష్ట్యా రెండు పార్టీలు ఒకటి సామ్యవాదానికి పూర్తిగా కట్టుబడి ఉన్నది. మరొకటి కట్టుబడదారీ విధానంలో సంపూర్ణ విశ్వాసం కలది—మాత్రమే నిలబ్రోకుతో గుంపుతాయంటూ కాంగ్రెసు లక్ష్యాన్ని శ్రీ కామరాజు చేసిన ప్రకటనను తప్పు దృష్టికి తీసుకుని రాగా, ఈ పరిస్థితి చేస్తే సోషలిస్టు ఆదర్శాలు కలిగి ఉండే నిర్మాణంపడే మొట్టమొదటి పార్టీ కాంగ్రెసు పార్టీ యేనని, అది దేశంలో కట్టుబడదారీ విధానాన్ని నిర్మిస్తున్నదని శ్రీ రాజేశ్వరరావు అన్నారు.

దేశంలోని ఇతర వామ పక్షాలతో పొత్తు ఏర్పాటు చేసుకుని కాంగ్రెసు పార్టీని ఎన్నికలలో ఓడించటమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమనీ, వామ పక్షాలు తమలో తమ సమైక్యతను సాధించుకుని కాంగ్రెసు పార్టీ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నడుపగార్యాలని ఆయన వివరించారు.

ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి కమ్యూనిస్టు పార్టీపై ఖరి సర్దుబాట్లకు అనువైనదిగా ఉంటుందనీ, రాష్ట్రాలలో ఇతరపార్టీల విషయంలో అది "సన్నని పుట్టుకోకు" అన్న దోరణి అనుసరించదనీ శ్రీ రాజేశ్వరరావు చెప్పారు. ఆంధ్రలో తమ పార్టీ, మరికొన్ని ఇతర పార్టీలు స్వతంత్ర పార్టీతో ఒక అంగీకారానికి రావచ్చునని, స్వతంత్ర పార్టీకి ఆంధ్రలోకల ప్రాతిపదిక రాజస్థాన్‌లో ఆ పార్టీకి కల ప్రాతిపదిక కంటే భిన్నమైనది కనుకనే ఇందుకు కారణమనీ తెల్పారు. ఆంధ్రలో పెద్దపెద్ద జమీందారులు, కోటీశ్వరులు కాంగ్రెసు పార్టీలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికలను గూర్చి, ఎన్నికల ప్రణాళికలను గూర్చి కనిన కార్యక్రమం ప్రాతిపదికగా కాంగ్రెసును ఓడించటం గూర్చి ఒక అంగీకారానికి వచ్చేందుకు వామ పక్షాల జాన్ మీటింగ్‌లో ఢిల్లీలో సమావేశం కాగలదని శ్రీ రాజేశ్వరరావు తెలియజేశారు.

వచ్చే ఎన్నికలలో కనిన కార్యక్రమం ప్రాతిపదికగా కాంగ్రెసుకు అభ్యుదయకరమైన ప్రత్యామ్నాయాన్ని నిర్మించేందుకు ఇతర పార్టీల పట్ల నిర్మాణాత్మకమైన వైఖరిని అనుసరించగలిగేందుకు సహకరించవలసిందిగా అతవారు కమ్యూనిస్టు పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. అలాంటిపొత్తు కుదుర్చుకోవటంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల మధ్య సమైక్యత ఏర్పడినా ఆహరమవుతారు. కొంతమంది అతవారు కమ్యూనిస్టు పార్టీ నాయకులు మళ్లీ భారత కమ్యూనిస్టుపార్టీపై నిర్విగ్రహకర ప్రచారం ప్రారంభించినందుకు అది కాంగ్రెసులో సహకరిస్తుందని అభాండాలు వేస్తున్నందుకు ఆయన విచారం వ్యక్తం చేశారు.

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి జూన్ 9 వ తేదీనుంచి 16 వ తేదీ వరకు హైదరాబాద్‌లో సమావేశమై, భారత సోషియలిస్ట్ కమ్యూనిస్టుపార్టీల మధ్యమార్గంలో జరిగిన మంతనాలకు సంబంధించి సమగ్ర నివేదికను పరిశీలించి, తగు నిర్ణయాలు తీసుకుంటుందనికూడా ఆయన చెప్పారు.

ఉరవకొండ బస్సుప్రమాదానికి తుపాకిమందు పేలుడు కారణం

మృతుల సంఖ్య పదిహేడుకు పెరుగుదల

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మే 29 : ఉరవకొండవద్ద గత గురువారంనాడు సంభవించిన బస్సు ప్రమాదంలో మరణించినవారి సంఖ్య శనివారం 17కు పెరిగింది.

తాడిపత్రికి చెందిన శ్రీ వీరేటి పెద్దరంగయ్యకుచెందిన ఈ బస్సు తాడిపత్రి, ఉరవకొండల మధ్య నడుస్తుంది.

బస్సు ప్రమాదానికి కారకమైన తుపాకి మందును రాయలచెరువులోని ఒక మైనింగ్ కంపెనీకి ఫ్యాక్టరీస్ అనేవారు తీసుకుపోతున్నారు. శ్రీ ఫ్యాక్టరీస్ తండ్రికి ఉపాధ్యాయులు నిల్చుచేసుకొనటానికి మాత్రమే లైసెన్సు ఉన్నది.

తుపాకిమందును రెండు గుడ్డసంచులలో మూటకట్టి, వాటిని జనసంచార సంచులలో పెట్టారని తెలుస్తున్నది. తాడిపత్రినుంచి బస్సు నాలుగుమైళ్లు వెళ్లాక చుక్కలూరు గ్రామంవద్ద బస్సులోనుంచి పెద్దశబ్దము వినవచ్చింది. బస్సులోపలంతటా పొగ కమ్ముకుపోయింది. డ్రైవర్ సమయోచితంగా గాయాలు తగిలాయి. అతను బస్సులోనుంచి దుమికి వేశాడు.

డ్రైవర్ దూకేసిన ఫలితంగా బస్సు బాలతప్పి నాగరగడ్డలదూరంలో పొలాల్లోకి వెళ్లిపోయింది. చెకింగ్ ఇన్‌స్పెక్టర్ బస్సులోనుంచి దుమికేశాడుగాని, అప్పటికే తగిలిన గాయాలవల్ల అక్కడికక్కడే మరణించాడు. కాలుతున్న బస్సులో గందరగోళం ఏర్పడి, ప్రయాణికులందరూ మంటలలోనూ, పొగలోనూ చిక్కుకుపోవటం జరిగింది.

మరొకబస్సుకుచెందిన చెకింగ్ ఇన్‌స్పెక్టర్ జాఫర్ ఈ దుర్ఘటనను చూసి తాడిపత్రి అగ్నిమాపక కేంద్రంలో తెలియజేశారనీ, అగ్నిమాపకదళాధికారి హుటాహుటిన అక్కడకు వచ్చారనీ తెలుస్తున్నది. స్థానికంగావున్న పోలీసులు కూడా వచ్చారు.

కాలుతున్న బస్సునుంచి 29 మందిని సజీవంగా బయటకి తీయగలిగారు. మంట అదుపుచేసి, బస్సునుండు పైర్లుమీనుంచి మొత్తంబస్సు, అందులోని సామాన్లు దగ్ధమైపోయాయి.

ముగ్గురు పురుషులు, ఒక మహిళ, ఒక బిడ్డ, బస్సులో కాలిపోయారు. తాడిపత్రి ఆసుపత్రికి తెచ్చిన 29 మందిలోనూ నలుగురు మరణించారు. మిగతా 25 మందిని అనంతపూర్‌లోని ఆసుపత్రిలో చేర్చారు. ఆ ఇరవయి అయిదుమందిలోనూ ఇద్దరు దోవలోనే మరణించారు. ఎనిమిదిమంది ఆసుపత్రిలో మరణించారు.

పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు వీలుపడ సంపారు. కలెక్టరు, పోలీసు, తదితర అధికారులు హుటాహుటిన అక్కడకు వెళ్లారు. విచారణ ప్రారంభించబడింది.

ఫ్యాక్టరీస్, అతనిపెంట వచ్చిన సాధారులు కూడా ప్రమాదంలో మరణించారు.

కాలుతున్న అగ్గిపుల్లవల్లగాని, సిగరెట్ వల్లగాని తుపాకీమందుకు నిప్పంటుకున్నదని భావించబడుతున్నది.

శకటంలోయలోకూలి 20 మంది మృతి

15 మందికి గాయాలు: బొంబాయికి 100 మైళ్ల దూరంలో 'హైవే'పై ఉల్లిటున

బొంబాయి, మే 29: బొంబాయి నూరు మైళ్ల దూరంలో హైవే అనే జోట, కార్మికులను తీసుకుని వెడుతున్న ఒక శకటం తీవ్రమైన ప్రమాదానికి లోనయినందున అందులోని నలభైమందిలో 20 మంది దుర్మరణం పాలైనారు మరో ఐదుగురు మంది గాయపడ్డారు

(ఫ్యాక్టరీవద్దనుండి బాగబడే పెద్ద లారీ లారీక్కుబండిలో సుమారు 60 మంది ఉన్నారు. ఈ కార్మికులుగల బస్సు భాగం (ఫ్యాక్టరీనుండి తగిలాయి క్రింద నున్న లోయలో మళ్లీ అనేచోట పడిపోయింది. ఈ లోయ లోతు సుమారు400 అడుగులు వుంటుంది.

పుణే—పూనా హైవేపుకూడ లూ దుర్ఘటన జరిగింది. ఒక ప్రయివేటు కంపెనీ ద్వారా లూ కార్మికులు లూ రెండ్లపై వెడల్పుచేసే కార్యక్రమానికినియమింపబడ్డారు.

అమెరికాలో రోడ్డు ప్రమాదాలలో 125 మంది మృతి

చికాగో, మే 29 : వేసవి సందర్భంగా శుక్రవారం సెలవలలో మొదటిరోజున 24 గంటల కాలంలో అమెరికాలో రోడ్డు ప్రమాదాలవల్ల 125 మంది అమెరికన్లు మరణించారు. గత శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి సోమవారంవరకు కొనసాగే ఈ సెలవు కాలంలో మొత్తం 540 మందిదాకా మరణించవచ్చునని భద్రతామండలి భయపడుతున్నది.

భారత-పాక్ సంబంధాలమీద తమ దేశం తోడ్పడగలదని

రష్యా ఉప ప్రధాన హామీ

న్యూఢిల్లీ, మే 29 : భారత్ పాకిస్తాన్‌ల మధ్య విబేధాలను గురించి తమదేశానికిపూర్తిగా తెలుసునని, ఇవి ఇరుగుపొరుగు దేశాలుగా సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకొనడంలో తోడ్పడ డానికి తాము సిద్ధంగా వున్నామని సోవియట్ యూనియన్ ప్రథమ ఉపప్రధాని శ్రీ మజ్రూక్ తెలియజేశారు.

పాకిస్తాన్‌లో పర్యటిస్తున్న రష్యా పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహిస్తున్న శ్రీ మజ్రూక్ నిన్న రావల్పిండిలో ఒక సభలో మాట్లాడుతూ, భారత్ పాకిస్తాన్‌ల మధ్య విబేధాలు కాలక్రమేణా సమసిపోగలవన్న ఆశాభావాన్ని వ్యక్తపరచినట్టు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

స్పిన్నింగ్ మిల్లు కామరాజు సందర్శనం

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

చీరాల, మే 29 : కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు నేడు ఇక్కడ సహకార స్పిన్నింగ్ మిల్లును సందర్శించారు.

మిల్లు అధ్యక్షుడు శ్రీ తాళ్లకోట నీరయ్య శ్రీ కామరాజుకు స్వాగతంచెప్పి, వివేదిక సమర్పించారు.

శ్రీ కామరాజు చేనేత సహకార కార్యాలయ భవనాన్ని కూడా తిలకించారు. శ్రీ పచ్చిపులుసు సుబ్బారావు ఆయనకు స్వాగతం చెప్పారు. శ్రీ నూనె సుబ్బారావు వినతిపత్రం సమర్పించారు. వాడరేవు పోర్టును అభివృద్ధిపరచాలనీ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రం చేపట్టాలనీ, విశాఖపట్టణంలోనే ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పాలనీ ఆ వినతిపత్రంలో కోరటం జరిగింది.

పూనా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి బాధ్యులు

సమాచారం తెలిపిన వారికి

బహుమతి : ఐ. జి ప్రకటన

బెల్గాం, మే 29 : బెంగుళూరు—పూనా ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి కారకులైనవారిని కనుగొనటానికి ఉపకరించే సమాచారం అందజేసినవారికి 500 రూపాయలు బహుమతి నివ్వగలమని పైనూరు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ ప్రకటించారు.

సపరణ

22—5—66 వ తేదీ ఆంధ్రపత్రికలో 5 వ పేజీ, 3 వ కాలంలో ప్రకటించబడిన "ఉపాధ్యాయులు కావలెను" అను దానిలో R.C.M.St. John's High School, Parvatipuram అని చదువబడును. దరఖాస్తులు పంపు తేదీ 10—6—66 వరకు పొడిగించబడినది.

కావలెను

గాలి గ్రేడు హైస్కూళ్లు, విశాఖపట్నం 1. సైన్సు టీచరు. (ఫిజికల్ సైన్సు) బయాలజీ టీచరు. (బయోలజీ సైన్సు) 2. ఇద్దరు తెలుగు పండితులు (గ్రేడు 2). భాషప్రవీణ మరియు పండిట్ ట్రైనింగ్ 3. ఇద్దరు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు (హైయ్యర్ గ్రేడు లేక లోయర్ గ్రేడు) రిజిస్ట్రేషన్ పుస్తకాలలో చేతనములు పంపబడును. అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు ఆంధ్రుకొనుటకు అర్హులే. 12.6.66 దరఖాస్తు కాపీ డి. ఇ. ఒ. విశాఖపట్నం పంపవలెను. కరస్పాండెంటు.

కావలెను

పి. బి. యం. హైస్కూల్‌లో పనిచేయుటకు గ్రేడు 2 తెలుగు పండితులు మరియు కావలెను. పోస్టులు పర్మనెంటు. సంతృప్తికరంగా పనిచేయు (సకారం జీతము అలౌన్సు సౌకర్యములు. పనియందు ఈ దిగువ విలాసములను అప్లికేషను పంపవలెను. అప్లికేషను కాపీ స్థానిక డి. ఇ. ఒ. గారికి పంపబడును.

మేనేజరు & కరస్పాండెంటు
పి. బి. యం. హైస్కూలు, విశాఖపట్నం—1

విద్యార్థి విషయము

శాంతా బ్యూటోరియల్ కాలేజి
(బాడీలు, 4 & 5 క్లాసు) గుంటూరు 2
పుట్టుపూర్వము: 1966 జూన్ 4. వ తేదీ
జలధర కళాశాల (4 వ క్లాసు)
తాలుకా కళాశాల (5 వ క్లాసు)
నిర్వహణ: శ్రీమతి శాంతకుమారి.
ఇంగ్లీషు మీడియం కాలేజి (4వ క్లాసు)
లేబరేటరీ, (ట్యూటర్ పార్టిల్) గలవు.
సెక్షనుకు 45 మంది విద్యార్థులుమాత్రమే.
ఉచిత ప్రాసెస్ నకు వ్రాయండి.
స్థాపితము : 1964. ఫోన్ : 1522

వ్యాపారము

ఒకసారి మాత్రము క్రియారెట్టు అమ్మకము ఆకర్షణీయమైన (కొత్తడిజైనులతోపరిధులు రంగులలో కాశ్మీర్‌ఆర్ట్ సిల్కులు అమ్మకములకు గలవు. (రంగులు) సిల్కుకి రూ. 10/— 2 సిల్కులు రు. 18/—3 సిల్కులు రు. 25/— 4 సిల్కులు రు. 32/— అర్డరు పంపినవారికి వెల్లలోపే పోస్టుద్వారా పంపబడును.

Arvind Agencies,
(A.P.T.55) Box 1408, Delhi-6.

శుభ్ర చికిత్స అక్కర్లేకుండా బాధాకరమైన మొలలను ఆణచివేయండి
దురదను బాగుపరుచుటకు బాధను నివారించుటకు

పక్షాన ఆ స్త్రీలందరూ కొత్త పరిశోధన పద్ధతులను ప్రదర్శించారు. ఈ పెన్ను ఆకు మొలను ఆణచివేసి, ఉచిత శీఘ్ర శీఘ్ర మరియు అత్యంత ఆధునిక పద్ధతిలో అన్ని రకాల మొలలను అన్ని శ్రేణులకు కాపాడి. ఇటువంటి ఆణచివేయడానికి ఇ స్థిరపరచి.

ఉస్మానియా యూనివర్శిటీ:

పి. యు. సి. పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, మే 29 ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు మార్చి - ఏప్రిల్‌లో నిర్వహించిన ప్రీ - యూనివర్శిటీ కోర్సు (సైన్సు, పరీక్షా ఫలితాలు.

ఫస్ట్ క్లాస్

59 పయ్యడ్ మెడికల్ ఆఫీసర్ (ఖైరతాబాద్ కాలేజి), 4260 సర్దార్ మహమ్మద్ (నైజాం కాలేజి) 4902 యస్. ఎం. కె. ఎస్. పాలగోపాల్ (న్యూ సైన్సు కాలేజి).

4382 4566 7185 4254
5004 4235 4215 4259
4902 4387 6839 4234
4253 5094 4258 7186 4965
2408 4233 4252 4219 4251
5084 5758 5064 4978 4220
5762 4242 3362 4217 4230
4245 4507 7003 4232 6457
4243 4248 7113 6957 4459
5066 7197 7216 503 4213
2406 5068 5241 237 5766
7213 7291 2402 6839 6952
4214 6706 6818 5759 6051
7101 1295 1431 4241 6955
7060 2196 4246 5430 5009
4963 6024 7086 337 4565
5996 3608 5083 6399 4340
2246 4247 4480 4681 5978
57 535 4310 6114 2092
4373 6860 6874 63 881
913 7220 3051 5446 5496
6525 1158 4238 6058 2095
5755 5880 12 1869 2365
4231 4484 5395 4261
7040 4 884 4680 4988
1422 4588 3670 3779
4244 7289 16 1425 5244
6960 7160 1194 3628 5038
6680 1412 1639 4250 4374
4600 853 859 2583 4985
2438 6336 50 3652 4757
4989 5003 5713 4386 4678
5737 5746 1148 2785
3976 4218 4573 5067 5947
266 1671 4987 6658 6687
